

## పోచంపల్లిని సందర్శించిన ట్రైనీ ఐఎఎస్ అధికారుల బృందం

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: బిహార్ రాష్ట్రానికి చెందిన 125మంది ట్రైనీ ఐఎఎస్ అధికారుల బృందం శనివారం పోచంపల్లిని సందర్శించారు. చేనేత క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా టూరిజం పార్క్‌లోని మ్యూజియం, మగ్గాలపై వస్త్రాల తయారి విధానాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చేనేత సహకార సంఘంలో ఇక్కత్ వస్త్రాలను పరిశీలించారు. నేత కళాకారుల నైపుణ్యాలను కొనియాడారు. ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ అంజన్ రెడ్డి వారి వెంట ఉండి గైడ్ చేశారు.



# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 27 సెప్టెంబరు , 2026 | పేజీలు : 7


# యూరియా బస్తాపై అదనపు బాదుడు..

**రైతుల జేబుకు చిల్లు...**
**రవాణా చార్జీ పేరుతో బస్తాకు రూ.41 వసూలు చేస్తున్న వైనం**
**తీవ్రంగా నష్టపోతున్న రైతులు....ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలంటున్న రైతులు**
**చౌటుప్పల్ పిఏసిఎస్‌లో నిబంధనలకు విరుద్దంగా విక్రయాలు**




ప్రజాపక్షం/చౌటుప్పల్ : కాలం సరిగ్గా కాకపోవడంతో పుట్టెడు శోకంలో ఉన్న రైతులకు రవాణా చార్జీల పేరుతో యూరియా బస్తాకు అదనంగా డబ్బులు వసూలు చేయడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు.వానలు కురవక పంటలు ఎండిపోతున్నాయనే బాధ ఒకవైపు...ఉన్న పంటను కాపాడాడానికి ఎరువులు కొందామంటే అదనపు బాదుడు మరోవైపు ఉండడంతో రైతన్న వెన్నువిరిగిపోతుంది.యూరియా బస్తాలు కొనుగోలు చేయాలంటే తిరుపతి వెంకన్న దర్శన టికెట్లు బుక్ చేసుకున్న దానికంటే ఎక్కవ శ్రమించాల్సి వస్తుందని వాపోతున్నారు.బుక్ చేసుకున్న యూరియా కొనుగోలు చేయడానికి పెర్టిలైజర్ షాప్‌ల వద్దకు వెళితే బస్తాకు రూ.41 అదనంగా వసూలు చేయడం పట్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చౌటుప్పల్ మండలం,పట్టణ కేంద్రంలో పెర్టిలైజర్ దుకాణాలు సుమారు 20 వరకు ఉన్నాయి.ఇందులో సింగిల్‌విండో సోసైటీ ఆధ్వర్యంలో రెండు,గ్రోమోర్ సెంటర్ ఉంది.ప్రైవేట్ పెర్టిలైజర్ షాపు యాజమానులు యూరియా బస్తా రైతుకు కావాలంటే మరో మందు కోనుగోలు చేస్తే ఇస్తామని కొందరు వ్యాపారులు రైతులకు షరతు పెడుతున్నట్లు సమాచారం.ఇక సింగిల్‌విండో ఆధ్వర్యంలో అమ్మే యూరియా బస్తాకు అదనంగా రవాణా చార్జీపేరుతో రూ.41అదనంగా వసూలు చేస్తున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారు.

**రవాణ చార్జీలు ప్రభుత్వం ఉపసంహరించుకోవడంతో**

ఎరువులపై రవాణ చార్జీలను ప్రభుత్వం ఉపసంహరించుకోవడంతో రైతులపై అదనపు భారం పడుతుంది.ఇదే అదునుగా భావించిన వ్యాపారులు బస్తాకు రూ.41 అదనంగా వసూలు చేస్తున్నారు.అవసరమైన యూరియా సరఫరా విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వేరువేరుగా యాప్‌లు రూపొందించాయి.యాప్‌ల ద్వారా యూరియా బుక్ చేసుకున్న రైతుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.సుమారు మండలంలోని పెర్టిలైజర్ షాపులు రోజుకు 600 బస్తాల యూరియా బస్తాలు అమ్ముతారు అనుకుంటే రైతుల నుండి సుమారు రోజుకు రూ.24,600 వసూలు చేసి రైతుల జేబులకు చిల్లు పెడుతున్నారు.ఈ లెక్కన సీజన్‌లో సుమారు 10వేల బస్తాలకు పైన అమ్మకాలు జరిగితే రూ.4,10,000 లు దోపిడి జరుగుంది.అదనంగా వసూలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువే.......**

ఎరువుల బస్తాలు నేరుగా సహకార సంఘం గోదాంకు మిర్యాలగూడ రైల్వే రేక్ పాయింట్ ద్వారా చేరుతున్నాయి. ఇందుకు సంబంధించిన రవాణ చార్జీలను మార్క్‌ఫెడ్ ద్వారా ఇన్నాళ్ళు ప్రభుత్వమే భరించింది.ఇటివల కాలంలో ప్రభుత్వం ఉపసంహరించుకుంటు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో చౌటుప్పల్ సింగిల్‌విండో పాలకవర్గం నిర్ణయం మేరకు బస్తాకు అదనంగా రూ.41 రైతుల నుండి వసూలు చేస్తున్నారు.బస్తా యూరియా కు ఎమ్మార్పి ధర రూ.266.50 ఉండగా రైతుల నుండి 307.50 వసూలు చేస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా సింగిల్‌విండో,ఇతర ప్రైవేట్ పెర్టిలైజర్ షాపులు యూరియా అమ్మకాలు జరుపుతున్న కూడా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**సంఘమే నష్టాన్ని భరించాలి...**

రైతుల వాటా మూలధనంతో నడుస్తున్న సహకార సంఘం యూరియా బస్తాలు విక్రయించడంతో నష్టాల్లో కురుకుపోతుందని ఓ డైరెక్టర్ చెప్తున్నారు. కానీ రైతుల ద్వారా, పంటలు కొనుగోలు చేయడం వల్ల వచ్చిన కమీషన్‌ల ద్వారా వచ్చిన నష్టాన్ని సంఘమే భరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**యూరియా బస్తాను ఎంఆర్‌పి ధరలకే అమ్మాలి**
**దోనూరి జనార్ధన్‌రెడ్డి,రైతు,డి.నాగారం**

యూరియా బస్తాకు అదనంగా రవాణ చార్జీలు వసూలు చేయడం తగదు.ఇప్పటికే ప్రభుత్వాలు పెట్టిన యాప్‌తో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం.దీనికి తోడు యూరియా బస్తాకు అదనంగా వసూలు చేయడంతో ఆర్ధిక భారం మాపై పడుతుంది.నిబంధనల ప్రకారం సోసైటీనే నష్టాన్ని భరించాలి.అదనంగా వసూలు చేస్తున్న షాపులపై అధికారులు చర్యులు తీసుకోవాలి...

**ప్రభుత్వం ఉపసంహరించుకోవడంతోనే రైతుల నుండి వసూలు : వై.రమేష్,సిఇఒ,చౌటుప్పల్ పిఏసిఎస్**

గతంలో కేంద్ర ప్రభుత్వం ఎరువుల బస్తాలపై రవాణ చార్జీలు చెల్లింది. ఇటీవల ప్రభుత్వం రవాణ చెల్లించమని ఉపసంహరిస్తు ఉత్తర్వులు ఇచ్చింది.దీనికి అనుగుణంగానే రవాణ చార్జీలు వసూలు చేస్తున్నాం.బస్తాకు రూ.50 నష్టం వాటిల్లుతుంది. సొసైటీకి నష్టం రాకుండా రైతుల నుండి వసూలు చేస్తున్నాము.

# చందుతండా రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

***అధ్వానంగా మారిన రహదారితో తండ ప్రజలకు తప్పని తిప్పలు***



ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండలంలోని బోయినపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చందుతండా గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న రోడ్డు కారణంగా వాహనదారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో గుంతలు సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది. ఆటోలు, కార్లు, ఇతర వాహనాలు కూడా రోడ్డుపై వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాయి. వాహనాలుతరచూదెబ్బతింటుండటంతో ప్రయాణికులకు అదనపు ఖర్చులు భారంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి రహదారి ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ రోడ్డు ఉందో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో పాదచారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వృద్ధులు, అత్యవసర పనులపై వెళ్లే ప్రజలు ప్రతిరోజూ ఈ రహదారిపైనే ఆధారపడాల్సి వస్తుండటంతో వారి కష్టాలు మరింత పెరుగుతున్నాయి. అత్యవసర సమయంలో అంబులెన్సు, ఇతర వాహనాలు వేగంగా గ్రామానికి చేరుకోవడంలో కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపుగా రెండు సంవత్సరాల క్రితం 64 లక్షల రూపాయలతో దక్కించుకున్న కాంట్రాక్టర్ ఈ రోడ్డుని నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి వీడడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులను వెంటనే చేసేలాగా చూడాలని తండా ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యేక ప్రతిభావంతులకు అండగా లీగల్ ఎయిడ్ క్లినిక్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రత్యేక ప్రతిభావంతులకు అండగా లీగల్ ఎయిడ్ క్లినిక్ నిలుస్తుందని ఫస్ట్ అడిషనల్ జిల్లా జడ్జి డాక్టర్ పి. శివరామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ కార్యాలయంలో శారీరక, మానసిక వైకల్యాలున్న ప్రత్యేక ప్రతిభావంతులకు చట్టపరమైన రక్షణ, ఉచిత న్యాయ సేవలు అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భవ్య కోవిలతో కలిసి ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధితులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాలు, సరైన మార్గదర్శకత్వం అందిస్తుందన్నారు. దాంతోపాటు చట్టపరమైన హక్కులపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలున్నా బాధితులు సంకోచించకుండా ఈ క్లినిక్‌ను సంప్రదించి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. హాసన్, లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్యానెల్ న్యాయవాది దావుల చిన్న వీర ప్రసాద్ పాల్గొన్నారు.

# విచారణ జరుపాలని మహిళా సంఘాల ఆందోళన



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** తుంగతుర్తి ఐకెపి ఏపిఎం యాదమ్మ ఏకపక్ష నిర్ణయాలతో మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆమెపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని మండలంలోని గానుగుబండ గ్రామ మహిళా సంఘాల సభ్యులు ఆందోళన చేశారు. గ్రామంలో మొత్తం సమభావన సంఘాల సంఖ్య 37 కాగా తేది.11.03.2026న సంఘబంధం లీడర్లను ఎంపిక చేశారని. వారి కాలపరిమితి 6 నెలలు గడవక ముందే ఏపిఎం యాదమ్మ, సిసి రమేషులు గ్రామ సంఘం మీటింగ్ ఏర్పాటు చేసి అదే రోజు 11 గంటలకు డబ్బు చాటింపు వేయించి ప్రస్తుతం ఉన్న సంఘబంధం సభ్యులను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వారిని తొలగించారని ఆరోపించారు. 2/3 మెజార్టీ లేకుండా కొత్త సభ్యులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అట్టి మీటింగ్‌లో హాజరైన మహిళలు సంఘాలలో లేనివారు ఉన్నారని విమర్శించారు. ఇది వ్యక్తిగత రాజకీయ కుట్రలో భాగంగా చేశారన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయమై వెంటనే స్పందించి ఆ ఎంపికను నిలుపుదల చేసి విచారణ జరిపి వారిపై తగిన చర్యలు తీసుకొని మాకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నారు.

# బాలల హక్కులపై అవగాహన



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** జిల్లా న్యాయసేవాధికార ఆదేశానుసారం మండల లీగల్ సర్వీస్ అథారిటీ (MLSC) రామన్నపేట ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేపాక (D) ఆవరణలో బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య హాజరై ప్రసంగించారు. విద్యార్థులు బడిలో ఉన్నప్పుడే వారి హక్కులు రక్షింపబడతాయని పిల్లలే తమ నిజమైన సంపద మరియు దేశ సంపద అని తల్లిదండ్రులు గుర్తించినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దటానికి అవకాశం ఉంటుందని అన్నారు. స్థానిక పాఠశాల హెచ్‌ఎం మరియు మండల విద్యాధికారి అడ్డగూడూర్ ఎన్.సబిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఏజి పి.శ్రావణ్ రామన్నపేట, ఫ్యానల్ అడ్వకేట్లు కూనూరు శ్రీనివాస్ గడ్డం నరసింహ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, డ్రగ్స్, గంజాయి, పోక్సో, రవాణా చట్టాలు, సైబర్ నేరాలు మీద, వివిధ టోల్ ఫ్రీ (2098,108,112,100,) నంబర్ల మీద అవగాహన కల్పించారు. అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యులు కానుగంటి శ్రీశైలం, లీగల్ సర్వీస్ ప్రతినిధి కురిమేటి యాదయ్య, జడ్‌పిహెచ్‌ఎస్ (సిపిఒ) కె.వకుల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నర్సయ్య, ఏఏపీసి చైర్మన్ సూరారం స్వాతి, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఉపాధ్యాయ ఉపాధ్యాయినీ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ మాసం వేడుకలు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పిల్లల శారీరక, మానసిక వికాసం మెరుగుపడటంతో పాటు సరైన సమతుల ఆరోగ్యం సిద్ధించాలంటే అంగన్వాడీ ముందస్తు ప్రాథమిక విద్యాబోధన, పౌష్టికాహారం ఎంతో అవసరమని ఐసీడీఎస్ సూపర్వైజర్లు కే.నాగమణి, ఆర్.వాణి తెలిపారు. సీడీపీఓ పి.వేణుగోపాల్‌రావు ఆదేశాల మేరకు మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని మూడు అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మన అంగన్వాడీ మన బాధ్యత అనే ప్రత్యేక నినాదంతో ఇస్లాంపుర సెక్టార్‌లోని ఇస్లాంపుర మొదటి, రెండో కేంద్రాలు, ఎన్ఎస్పి క్యాంప్ సెక్టార్ పరిధిలోని అశోక్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఇసీసిఈ డే సందర్భంగా విజ్ఞానదాయక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. శనివారం ఆయా కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలతో కలిసి అంగన్వాడీ సిబ్బంది పోషణ మాసం ప్రతిజ్ఞను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పి.కవిత, ఎండీ.రషీదా బేగం, జ్యోతి, షబానా బేగం, విజయలక్ష్మి, గీత, ఆయాలు ఎస్కె.రహీమున్నీసా బేగం, రోజా, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు, తల్లులు, వార్డు నివాసులు తదితరులు పాల్గొన్నారు.



# శంభుస్వామి కోడేకు అంతిమయాత్ర

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** అడ్డగూడూరు మండలంలోని లక్ష్మిదేవికాల్వ గ్రామంలో శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామానికి చెందిన శంభుస్వామి దేవుని కోడే అనారోగ్యంతో శుక్రవారం రాత్రి లక్ష్మిదేవికాల్వ గ్రామంలో మరణించగా గ్రామ పంచాయతీ, ప్రజలు శనివారం అంతిమ యాత్ర ఘనంగా నిర్వహించారు. తదనంతరం చిత్తలూరు గ్రామ పెద్దలకు అప్పచెప్పడం జరిగింది. ఈకోడే సుమారు 15 సంవత్సరాల నుంచి గ్రామంలో ఉంటుంది. ఆనారోగ్యంతో మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. డప్పు చప్పుల్లతో, మహిళలు కోళాటాలతో ఘనంగా అంతిమయాత్ర నిర్వహించి, వీడ్కోలు పలికారు. ఉపసర్పంచ్ కంబాల వీరయ్య, పెద్దలు వల్లంభట్ల రవిందర్ రావు, అంజమ్మ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# అశోక్‌ను పరామర్శ



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల పరిధిలోని మనావత్ తండాలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షనలో గాయపడి హైదరాబాద్‌లోని ఆరుద్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రమావత్ అశోక్‌ను దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ శనివారం పరామర్శించారు. ఈసందర్భంగా వైద్యులను అశోక్ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆయన కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు గోపాల్‌గౌడ్, గణేష్ ఉన్నారు.

# ఇంద్రసేనారెడ్డి జన్మదినం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని సోలిపేట గ్రామంలో శనివారం రోజున సిఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు ఇంద్రసేనారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పూడూరు ఆంజనేయ గౌడ్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చీర్ల శ్రవణ్ కుమార్ యాదవ్, చీరాల కరుణాకర్, బీఎల్‌ఏ గోవర్ధన్ రెడ్డి, రాచమల్ల మహేష్, దేవేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# అక్టోబర్ 1న చాగంటి ప్రవచనం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆధ్యాత్మిక చింతనను పెంపొందించే కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 1న జరిగే ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వర రావు ప్రవచనాన్ని జిల్లా కేంద్రంలోని రవి మహాల్‌లో నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట సేవా, ఆధ్యాత్మిక మిత్రమండలి అధ్యక్షుడు బొమ్మిడి అశోక్ తెలిపారు. ఈ ప్రవచనానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని రవి మహాల్‌లో ప్రవచన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా సూర్యాపేట ప్రజలు చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాన్ని ప్రత్యక్షంగా వినాలని కోరుకుంటున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రవచనం కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు వీరవెల్లి విజయ్ శంకర్, నూకల శైలేందర్, వాస చంద్రశేఖర్, ఇమ్మడి సందీప్, బొమ్మిడి సంతోష్, గుండా సుజన్, కిషోర్, రోహిత్, శంకర్, దుర్గాప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని కాపాడటంలో ప్రభుత్వాలు విఫలం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పాలకులు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాల వల్ల దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని, రైతాంగాన్ని కాపాడటంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శనివారం నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగనున్న రైతు సంఘం జాతీయ మహాసభల సూచికగా మిర్యాలగూడ పట్టణంలోని సుందరయ్య చౌక్ వద్ద 36 రైతు సంఘం జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల దేశవ్యాప్తంగా సాగు రంగం పూర్తిగా కుదేలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ ప్రతినిధి డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కమిటీ ప్రతినిధి రవినాయక్, పట్టణ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, గూడూరు గ్రామ సర్పంచ్ కృష్ణయ్య, ముఖ్య నాయకులు రమేష్ పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడితేనే ఆరోగ్యకర భవిష్యత్తు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రకృతి సమతుల్యత దెబ్బతింటే గాలి,నీరు,నేల కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.హిమబిందు అన్నారు.ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శనివారం నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణే ఆరోగ్య రక్షణకు మూలమని,పర్యావరణాన్ని కాపాడితేనే ఆరోగ్యకర భవిష్యత్తు సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ వ్యవస్థాపక చైర్మన్ శ్యామల నాగసేనారెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి లావణ్య కుమారి,సీడీపీఓ చంద్రకళ,పాల్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి పాల్ రెడ్డి రామ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పర్యావరణ ఆరోగ్య సమస్యలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.





## పేదలపక్షపాతి ప్రకాశరావు

**ప్రజాపక్షం/నకిరేకల్:** పేద,బడుగు బలహీనవర్గాల కోసం జీవితాంతం పనిచేసిన సిపిఎం సీనియర్ నాయకుడు బిచినేపల్లి ప్రకాశరావు సేవలు చిరస్మరణీయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు,మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.శనివారం నకిరేకల్‌లోని కేఆర్ ట్రస్ట్ భవనంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశరావు సంస్మరణ సభ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రకాశరావు చిత్రపటానికి రంగారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి,డబ్బికర్ మల్లేష్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ప్రమీల పాల్గొన్నారు.

## చరిత్రకు గౌరవం, పరిశుభ్రతకు ప్రాధాన్యం




**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోనీ చారిత్రక,పర్యాటక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎఫ్‌సీఐ డీఎం సువీన్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హి సేవాలో భాగంగా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పానగల్లు సమీపంలోని చారిత్రక ఛాయా సోమేశ్వరాలయంలో ఎఫ్‌సీఐ అధికారులు, సిబ్బంది స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం,కొలను,పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ ఏజీఎం రాఘవేంద్ర సింగ్,సీనియర్ అధికారులు పవన్,ప్రకాశ,ఆదిమల్ల శంకర్, కాసి రెడ్డి,సాజిత్,రాము,ఉద్యోగులు జనార్దన్,మమత,గిరీష్మ,దివ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై వివక్షత సమాజ అభివృద్ధికి నిరోధకం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నేటి ఆధునిక సమాజంలో మహిళలు ఇంకా జెండర్ వివక్షను ఎదుర్కొంటున్నారంటే ఆది సమాజ అభివృద్ధి నిరోదకంగా ఉంటుందని ఇందిర క్రాంతి పథకం జిల్లా మేనేజర్ బెనర్జి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని ఐకెపి కార్యాలయంలో మహిళ జెండర్ వివక్షతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఏ రంగంలో పనిచేస్తున్న వారిపై జెండర్ వివక్షత కాకూడదన్నారు. హుజూర్‌నగర్ ఐకెపి ఎపిఎం అనురాధ, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కళ్యాణి, సిసి నర్సయ్య, అకౌంటెంట్ సుజాత, సిబ్బంది, మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



## వివిసి ట్రాక్టర్స్ కంపెనీ రైతులకు మెరుగైన సేవలు అందించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వివిసి ట్రాక్టర్స్ ఆధ్వర్యంలో అందుబాటులోకి వచ్చిన నూతన హార్వెస్టర్లు రైతాంగానికి మెరుగైన సేవలు అందించి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ సూచించారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఉన్న వివిసి ట్రాక్టర్స్ షోరూమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ దుగ్యాల ప్రజాపతితో కలిసి నూతన దస్ మేష్ ట్రక్ 731 హార్వెస్టర్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో రైతులు తమ పంట పొలాల్లో కోతలను వేగవంతంగా పూర్తి చేసుకునేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకుంటున్నారని తెలిపారు. నూర్పిడి చేసిన ధాన్యాన్ని ఎంతో వేగంగా ట్రక్కులోకి లోడ్ చేయడానికి వీలుగా రూపొందించిన ఈ హార్వెస్టర్, ఏకకాలంలో 15 బస్తాల ధాన్యాన్ని నిల్వ చేసుకునే సామర్థ్యాన్ని కలిగి ఉండటం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిసి ట్రాక్టర్స్ మేనేజర్ స్వాతి రెడ్డి, సర్వీస్ మేనేజర్ కరుణాకర్, కంపెనీ ప్రతినిధులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషపై పట్టు సాధిస్తేనేఉజ్వల భవిష్యత్తు



**ప్రజాపక్షం/నకిరేకల్:** మాతృభాషలో స్పష్టంగా చదవడం,రాయడం నేర్చుకున్నప్పుడే విద్యార్థులు విద్యలోనూ, జీవితంలోనూ ఉన్నత విజయాలు సాధించగలరని డిఈఓ సుశీందర్‌రావు అన్నారు. ప్రతి తరగతిలో విద్యార్థుల భాషా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. శనివారం నకిరేకల్ మండలం నోముల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. తొలుత ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి బోధనా తీరును పరిశీలించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి గణితంలో కూడికలు, తీసివేతలు, సంఖ్యకుముందుత ర్వాత వచ్చే సంఖ్యలను గుర్తించడంపై వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. పదో తరగతి విద్యార్థుల చదివే నైపుణ్యాలను పరిశీలించి,రానున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని వారికి మార్గదర్శనం చేశారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు చలమరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూమయ్య సాహిత్యం రేపటి తరానికి కూడా మార్గదర్శకం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలుగు సాహిత్యంలో ఆచార్య అనుమాండ్ల భూమయ్య సాహిత్యం అజరామరమని,ఆయన కావ్యాలు నేటి తరానికే కాదు రేపటి తరానికి కూడా మార్గదర్శకమని అమెరికా విస్కాన్సిన్ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు అప్పాజోస్యుల సత్యనారాయణ కొనియాడారు.తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో శనివారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఆచార్య అనుమాండ్ల భూమయ్య సాహిత్య స్వర్ణోత్సవం ఘనంగా జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన అప్పాజోస్యుల సత్యనారాయణ మాట్లాడరూ.సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ సాహితీ స్వర్ణోత్సవాన్ని తెలుగు శాఖ నిర్వహించడం గర్వకారణమని అన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ భూమయ్య సాహిత్యం అత్యంత రసార్ద్రమైనదని,ఎంతో రమణీయమైనదని అన్నారు. సదస్సు సంచాలకులు డాక్టర్ వెల్దండి శ్రీధర్ మాట్లాడుతూభూమయ్య 1976లో తొలి రచన వెలువరించారని, ఈ ఏటితో ఆయన సాహిత్యం స్వర్ణోత్సవం జరుపుకుంటోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కోయి కోటేశ్వర రావు, బూర్ల వెంకటేశ్వర్లు,రావులపాటి,డాక్టర్ పసునూరి రవీందర్,డాక్టర్ తండు కృష్ణయ్య, అరుణ, దూళిపాళ శివ,లహరి,డాక్టర్ డి.లక్ష్మయ్య, సాహితీవేత్తలు బైరెడ్డి కృష్ణారెడ్డి,శంకర్ రావు, అధ్యాపకులుసైదులు,అంజయ్య,ప్రభాకర్, డాక్టర్ బోయపల్లి డాక్టర్ చిట్టెమ్మ,నాజియా,నస్రీన్, పీజీ,డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భూముల రీ-సర్వేపై రైతులకు అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/నాంపల్లి** :మండలంలోని బ్రాహ్మణ గౌరారం గ్రామంలో చేపట్టనున్న భూముల డిజిటల్ రీసర్వే ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం నమిల్లగూడెం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి చండూరు ఆర్‌డిఓ శ్రీదేవి హాజరై మాట్లాడుతూ బ్రాహ్మణ గౌరారం శివారులో 526 ఎకరాల భూమి ఉందని,పట్టా భూములు, ప్రభుత్వ భూములు,దశాబ్దాల నాటి భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సమగ్ర రీసర్వేను చేపడుతోందని తెలిపారు.రీసర్వే ద్వారా ప్రతి అంగుళం భూమిని అత్యంత కచ్చితత్వంతో కొలిచి హద్దులను నిర్ధారిస్తామని స్పష్టం చేశారు.సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో ప్రత్యేక భూదార్ సంఖ్యతో కూడిన ఎల్‌పీఎం నంబర్‌తో కొత్త పాస్ పుస్తకాలు అందజేస్తారని తెలిపారు. సర్వే బృందాలు క్షేత్ర స్థాయికి వచ్చినప్పుడు రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు, లింక్ డాక్యుమెంట్లతో సరిహద్దుల వద్ద స్వయంగా హాజరై సరిహద్దులు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాలకులు దేవరాజ్, తాహసిల్దార్ అంబటి ఆంజనేయులు,మండల సర్వేయర్ రాణా ప్రతాప్ సింగ్,ఆర్ఐ గోపిరాజు,గ్రామ సర్పంచ్ నారాయణ రెడ్డి,వడ్డేపల్లి సర్పంచ్ జంపాల లక్ష్మీ సైదులు, దామెర సర్పంచ్ శోభ,సహదేవ్, జీపీఓ శేఖర్,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## మదర్సా మదీనతుల్ ఉలూమ్ సందర్శన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ సమాజంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో ఉన్న మదర్సా మదీనతుల్ ఉలూమ్‌ను ఆయన నేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా మదర్సాలోని మత పెద్దలు, నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆత్మీయంగా సమావేశమై సంభాషించారు. మదర్సాలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, వసతులు, భోజన వసతి, విద్యాభ్యాస క్రమం తదితర కీలక అంశాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, మదర్సా నిర్వాహకులు, స్థానిక ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్‌పై సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సోషల్ మీడియాలో నకిలీ ఖాతాలను సృష్టించి మాజీ మున్సిపల్ చైర్మన్‌పై అసత్య ప్రచారాలు చేస్తూ వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని తిరునగర్ భార్గవ్ ఫౌండేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫౌండేషన్ ప్రతినిధులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ పదవీకాలం ముగిసి 20 నెలలు గడిచిన తర్వాత, ఇప్పుడు మున్సిపల్ కార్యాలయం పేరుతో అవినీతి ఆరోపణలు చేస్తూ లేనిపోని అసత్యాలను ప్రచారం చేయడం సరికాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తిరునగర్ భార్గవ్ ఫౌండేషన్ ప్రతినిధులు సముద్రాల వినయ్, రామకృష్ణ, ముఖేష్, మహేష్, సిద్ధం మధు, రాజేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చలకాని వెంకన్నకు ఘనసత్కారం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా చలకాని వెంకన్న ఎన్నిక కావడం నకిరేకల్ ప్రాంతానికి గర్వకారణమని ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి న్యాయ సంస్థలో కీలక బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని అన్నారు.బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం శనివారం తొలిసారిగా నకిరేకల్ నియోజకవర్గానికి వచ్చిన చలకాని వెంకన్నకు నకిరేకల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా సన్మానించారు.శాలువాకప్పి,పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజార్ల శంబయ్య,వైస్ ప్రెసిడెంట్ ఉప్పల వెంకటరమణ,జనరల్ సెక్రెటరీ నోముల మనోహర్ న్యాయవాదులు గోవిందరాజులు,వేణుగోపాల్,కొమరయ్య హాఫీజ్,నర్సిరెడ్డి సోమయ్య,ఓంకార్ వీరస్వామి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని సర్పంచ్ అరుణ రమేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గారకుంట తండా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యను వ్యాపారంగా మార్చి ప్రైవేట్ సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్యతో సరిపోదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదానాయక్, సురభి సైదులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు విజయ లక్ష్మి , సుధాకర్, నాగునాయక్ పాల్గొన్నారు.



## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యామ్‌సుందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెలిదండలోని జడ్పి ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోజు రోజుకు పెరుగుతున్న సాంకేతికతను చెడు మార్గాలకు కాకుండా మంచికోసం, సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నగాని సాంబయ్య, ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్, అడ్వకేట్ చెన్నగాని మహేష్, మలిదశ ఉద్యమకారులు మేకల నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, కోర్టు సూపరిండెంట్ పానుగోతు సైదానాయక్, లీగల్ సర్వీస్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ



**ప్రజాపక్షం/మునగాల:** పేద, బడుగు, బలహీన వర్గాలకు సన్నబియ్యం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజలకు నూతన స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్నట్లు కొక్కిరేణి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోటు అశోక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో నూతన రేషన్‌కార్డులను పంపిణీని మండల పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావుతో కలిసి పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన పోటు అశోక్ దంపతులను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు కొప్పుల జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన ఇంటిని పరిశీలించిన తహసీల్దార్

**ప్రజాపక్షం/అనంతగిరి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో సంపంగుల నర్సింహరావు పూరిగుడిసె కూలిపోయింది. దీంతో వారు నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న అనంతగిరి మండల తహసిల్దార్ కమాలకర్, స్థానిక సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు శనివారం కూలిన ఇంటిని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించారు. జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అర్హత ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు ప్రయత్నాలు చేస్తామని, నష్ట పరిహారం అందించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు.



## నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించినందుకు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా,సవ్యంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా ప్రజలు,ప్రజాప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,అధికారులు,సిబ్బందికి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,ఎస్‌పి శరత్ చంద్ర పవార్ కృతజ్ఞతలు తెలిపారు.శనివారం కొందరు కమిటీ సభ్యులు కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించినందుకు కలెక్టర్, ఎస్‌పిలు వారిని అభినందించి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ జిల్లాలో అందరి సహకారంతో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో,సూచనలు పాటిస్తూ ప్రజలు, అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో గణపతి నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా ముగించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,డీఆర్‌ఓ దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ నుంచి ఎంజియూకు నాలుగు ఎలక్ట్రిక్ వాహనాలు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నల్లగొండ రీజియన్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా శనివారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి నాలుగు ఎలక్ట్రిక్ వాహనాలను అందజేసింది.ఎస్‌బీఐ నల్లగొండ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రియబ్రత మిశ్రా,రీజినల్ మేనేజర్ పి. పద్మబాబు గౌడ్‌లు వాహనాలను అధికారికంగా విశ్వవిద్యాలయానికి అప్పగించారు.వర్సిటీ తరఫున రిజిస్ట్రార్ ప్రొఫసర్ కె.అంజిరెడ్డి వాటిని స్వీకరించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఎస్‌బీఐ అందించిన సీఎస్ఆర్ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎస్‌బీఐ అధికారులు,విశ్వవిద్యాలయ అధ్యాపకులు కలిసి ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్లు శ్రీమన్నారాయణ,కె. శ్రీరామ్,అనిల్,అన్నెపర్తి శాఖ మేనేజర్ చైతన్య,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి,ప్రిన్సిపాల్స్ అరుణప్రియ, హరీష్ కుమార్,ఆచార్య వసంత పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై చర్చ




**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్పెషల్ అధికారి రవి కుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, వివిధ శాఖల పనితీరుపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యపై సమావేశంలో చర్చ జరగగా గ్రామాల్లో విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచ్‌లు అధికారులను కోరారు. చందంపేట మండలానికి సంబంధించి విద్యుత్ శాఖలో ఇంచార్జీ వ్యవస్థ కొనసాగుతుండడంతో కొన్ని పనులు నత్తనడకన సాగుతున్నాయని, సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తూ చర్యలు, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్ల ఏర్పాటు, మరమ్మతులు, గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై చర్చించారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపిడివో వెంకటేష్, తహశీల్దార్ సత్యనారాయణ, ఏవో లక్పతి, ఏఈ రాజు, నాగలీల, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పెన్‌పహాడ్ మండల ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల



MANDAL BEST TEACHER AWARDS SELECTION LIST – MP PENPAHAD

For the Year 2026-27

| S.No. | Name of the Best Teacher | Designation | Name of the School (Place of Working) | |
|---|---|---|---|---|
| 1 | CH Anjaiah | GHM | ZPHS GAJULAMALKAPURAM | |
| 2 | SK Rafiya | SA (M) | ZPHS Penpahad | |
| 3 | J Radha | SA (BS) | ZPHS Annaram (N) | |
| 4 | A Surendhar Reddy | SA (M) | ZPHS Bhakthalapuram | |
| 5 | N Sandhya Rani | SA (PS) | ZPHS Cheedella | |
| 6 | M Sunitha | SA (PD) | ZPHS Annaram (N) | |
| 7 | K Sampath | PGT (Eco) | TGMS Anajipuram | |
| 8 | S Anitha | TGT (P.Sci) | MJPT BC(W) Singareddypalem | |
| 9 | P Manemma | CRT | KGBV Penpahad | |
| 10 | S Krishnamurthy | SGT | MPPS Nagulapahad | |
| 11 | D Girija | SGT | MPPS Seetharampuram | |
| 12 | S Lingaiah | SGT | MPPS Anajipuram | |
| 13 | S Naresh | SGT | MPPS Megya Thanda | |
| 14 | G Venkateshwarlu | SGT | MPUPS Potlapahad | |
| 15 | P Naveen | SGT | MPPS Annaram (N) SC Colony | |
| 16 | A Saritha | SGT | MPPS Cheedella | |
| 17 | G Srikanth | SGT | MPPS Chinnaseetharam Thanda | |
| 18 | V Padma | SGT | MPPS Mohammadapuram | |
| 19 | V Jacob | SGT | MPUPS Chetlamukundapuram | |
| 20 | S Mahesh | SGT | MPPS Singareddypalem | |
| 21 | B Vijay Kumar | SGT | MPPS Anantharam | |
| 22 | MD Khaja Waheeduddin | CRP | ZPHS Gajulamalkapuram Complex | |

24/9/26
Mandal Educational Officer
M.P. Penpahad

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, విద్యా ప్రమాణాల పెంపునకు, పాఠశాలల సమగ్ర అభివృద్ధికి కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక జాబితా శనివారం మండల విద్యాశాఖ అధికారి అధికారికంగా విడుదల చేశారు. ఈ అవార్డులకు మండల వ్యాప్తంగా మొత్తం 22 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యా సిబ్బంది ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో గాజులమల్కాపురం సిహెచ్ అంజయ్య గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, పెన్‌పహాడ్ ఎస్‌కె రఫియా స్కూల్ అసిస్టెంట్ గణితం, అన్నారం(ఎన్) జె. రాధ స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్, భక్తలాపురం ఎ. సురేందర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ గణితం, చీదెళ్ళ ఎన్. సంధ్యారాణి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, అన్నారం (ఎన్) ఎమ్. సునీత స్కూల్ అసిస్టెంట్ ఫిజకల్ డైరెక్టర్, అనాజిపురం కె. సంపత్ పిజిటి ఎకనామిక్స్, సింగిరెడ్డిపాలెం ఎస్. అనిత టిజిటి ఫిజికల్ సైన్స్, పెన్‌పహాడ్ పి. మానెమ్మ, సిఆర్‌టి, నాగులపహాడ్ ఎస్. కృష్ణమూర్తి ఎస్‌జిటి, సీతారాంపురం డి. గిరిజ ఎస్‌జిటి, అనాజీపురం ఎస్. లింగయ్య ఎస్‌జిటి, మేగ్యతండ ఎస్. సురేష్ ఎస్‌జిటి, పొట్లపహాడ్ జి. వెంకటేశ్వర్లు ఎస్‌జిటి, అన్నారం(ఎన్) ఎస్సీ కాలనీ పి. నవీన్ ఎస్‌జిటి, చీదెళ్ల ఎ. సరిత ఎస్‌జిటి, చిన్న సీతారాం తండ జి. శ్రీకాంత్ ఎస్‌జిటి, మహమ్మదాపురం వి. పద్మ ఎస్‌జిటి, చెట్లముకుందాపురం వి. జాకబ్ ఎస్‌జిటి, సింగిరెడ్డిపాలెం ఎస్. మహేష్ ఎస్‌జిటి, అనంతారం బి. విజయ్ కుమార్ ఎస్‌జిటి, గాజులమల్కాపురం కాంప్లెక్స్ ఎండి. ఖాజావహీదుద్దీన్ సిఆర్‌పి లు ఎంపికయ్యారు.



## కల్తీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు మాత్రమే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘించి కల్తీ ఎరువులు విక్రయిస్తే సంబంధిత డీలర్లపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి మేకల రుషేంద్రమణి హెచ్చరించారు. శనివారం మిర్యాలగూడ మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను ఎన్డీసీఎంఎస్ అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువుల నాణ్యత, అందుబాటులో ఉన్న నిల్వలు, ధరల పట్టికలు, విక్రయాల రికార్డుల రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మేకల రుషేంద్రమణి మాట్లాడారు. ఈ తనిఖీల్లో ఎన్డీసీఎంఎస్ అధికారి నారాయణమూర్తి, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎరువుల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన పర్యావరణమే పునాది




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆరోగ్యకరమైన సమాజానికి పరిశుభ్రమైన పర్యావరణమే పునాదని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. భారతీయ నర్సింగ్ కౌన్సిల్ (ఐఎన్‌సి) పాఠ్యప్రణాళికలో భాగంగా భవానీ గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులు సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలోని వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ రీసైక్లింగ్, మురుగునీటి శుద్ధి కేంద్రాలను సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. నర్సింగ్ విద్యార్థులకు ఆసుప్రతి సేవలతోపాటు పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణ బాధ్యతపై అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. మున్సిపల్ కమీషనర్ హన్మంత రెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్ విద్యార్థులకు వివిధ వ్యర్థాల నిర్వహణ విధానాలను వివరించారు. ఆఫీసర్ సూపరింటెండెంట్ సారధి, ప్రిన్సిపాల్ కీర్తన, సౌమ్య, జానకి, శిరీష, శైలజ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు




**ప్రజాపక్షం/డిండి;** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న నేపథ్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నర్ర వేజనా తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమీక్షా సమావేశం మండల ప్రత్యేక అధికారి కమలాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయా శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామ పంచాయతీల అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ఇంచార్జ్ ఎంపివో జంగయ్య, ఏపివో శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విబి-జి రాంజీ గ్రామ సభల షెడ్యూల్

**ప్రజాపక్షం/మర్రిగూడ :** 2027/28 ఆర్థిక సంవత్సరం లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా పనుల ఎంపిక కోసం మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీజీ మున్నయ్య తెలిపారు.ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో క్షేత్ర స్థాయిలో పర్యటించి, గ్రామ కూడలిలో సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ వేసి ప్రతి ఇల్లు, ఫీల్డ్ తిరిగి పనులు గుర్తించాలని సూచించారు.అనంతరం అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున ఫైనల్ గ్రామ సభ నిర్వహించి, ఆమోదించిన పనులకు అంచనాలు వేసి పరిపాలనా ఆమోదం కోసం జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు తెలిపారు.




## రోడ్లను, పరిసరాలను శుభ్రం చేద్దాం

**ప్రజాపక్షం/భువనగిరి** : తాజ్ పూర్‌లో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్వచ్ఛతా హి సేవా 2026 [sep 17oct 02] స్వచ్ఛత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం జాతీయ ఆరోగ్య మిషన్ 'స్వచ్ఛతా హి సేవా 2026' కార్యక్రమంలో భాగంగా తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో గత రెండు రోజులుగా జరిగిన వినాయక నిమజ్జనాల ఊరేగింపు సందర్భంగా చౌరస్తాలలో, ప్రధాన రహదారి, వీధి రోడ్లపైన, బాణా సంచా చెత్త, పువ్వులు, రంగు కాగితాలు తదితర పేరుకుపోయిన చెత్తను గ్రామ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా.ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిర్యాని హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలో శనివారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు బిర్యాని హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నాణ్యత లేని పదార్థాలను పరీక్షించి, సీజ్ చేసి గ్రామ పంచాయతీ డంపింగ్ యార్డ్‌కు పంపిదంపు చేశారు. బిర్యాని తింటున్న కస్టమర్లను సైతం సాక్షులుగా సంతకాలు తీసుకొని బిర్యాని, ఫ్రైడ్ రైస్ హోటళ్ల యజమానులకు ప్రత్యేక సూచనలు చేశారు. బిర్యాని, ఫ్రైడ్ రైస్ హోటళ్ల నిర్వాహకులు కల్తీ, నాణ్యత లేని పదార్థాలను వాడినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయులు దేశ భవితకు పునాదులు

**ప్రజాపక్షం/మోతె** : ఉపాధ్యాయులు దేశ భవితకు పునాదులు వేస్తున్నారని ఎంపిడిఓ సందీప్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం 202627 విద్యా సంవత్సరానికి మండల విద్యాధికారి గోపాల్ రావు అధ్యక్షతన జరిగిన ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా మామిళ్లగూడెం ఏలె శ్రీనయ్య, ఉర్లుగొండ ఉమాపతి, నరసింహాపురం టి. రవీందర్, అన్నారుగూడెం కె. సంధ్య, సర్వారం జి. శ్రీనివాస్, కొత్తగూడెం ఎల్. ప్రవీణ్‌కుమార్, సిరికొండ కె. శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.



## డిండి ఆయకట్టు రైతులకు నీరివ్వండి...

**ప్రజాపక్షం/డిండి;** డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగానికి సాగు నీరు అందించాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ఆదేశానుసారం శనివారం కాంగ్రెస్, సిపిఐ నాయకులు అచ్చంపేట ఎంఎల్‌ఏ వంశీకృష్ణను ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో కలిశారు. డిండి మండల ప్రజలు, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని డిండి ఆయకట్టుకు వెంటనే నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. పంటలకు సాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టి, డిండి ఆయకట్టును నీటితో నింపాలని కోరారు. ఈసందర్భంగా సానుకూలంగా స్పందించిన అచ్చంపేట ఎంఎల్‌ఏ వంశీకృష్ణ సిఎం రేవంత్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌లు తనకు ఈ విషయంపై మాట్లాడరని, ఇరిగేషన్ అధికారులతో ఇప్పటికే మాట్లాడినట్లు ఆయన తెలిపారు. రాబోయే రెండు,మూడు రోజుల్లో డిండి ప్రాజెక్టుకు నీరు



అందించే విదంగా అధికారులకు తెలుపనున్నట్లు ఎంఎల్‌ఏ వంశీకృష్ణ తెలిపారు. ఎంఎల్‌ఏను కలిసిన వారిలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, మండల సిపిఐ సహాయ కార్యదర్శి శైలేష్, నాయకులు వెంకట్, నారాయణరెడ్డి, శ్రీను, ప్రవీణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, బద్యానాయక్, రవి, లక్ష్మయ్య, శంకర్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఉపాధికి రూ.2 లక్షల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి పేదలకు పని కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు.శనివారం డికె భవన్‌లో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 200 రోజుల పని,రోజుకు రూ.700 వేతనం కల్పించాలని,పట్టణ పేదలకు కూడా ఉపాధి హామీ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడమే తక్షణ పరిష్కారమని, ఉపాధి హామీ కోసం అదనంగా రూ.2 లక్షల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని వెంటనే ప్రకటించి,దేశవ్యాప్తంగా విస్తృతంగా పనులు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు,నిధులు మంజూరు చేయాలని కోరారు.అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కత్తుల లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు,గండమల్ల రాములు, రెమిడాల పరశురాములు, పెంటమల్ల సుకన్య పాల్గొన్నారు.

## సమన్వయంతోనే సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/నకిరేకల్:** గ్రామాల్లో ప్రజా సమస్యలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.శనివారం నకిరేకల్ మండల ప్రజా పరిషత్ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా అధికారులు జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని కోరారు.గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ మం జుల మాధవరెడ్డి, ఎంపీడీవో బ్రహ్మాచారి,తహశీల్దార్ యశ్వంత్‌రాజ్, సిడిపిఓ అస్రా అంజుమ్, ఎంఈవో మేక నాగయ్య,సూపర్‌వైజర్లు




భవాని, రాధిక, సర్పంచులు నర్సింగ్ ఎల్లయ్య,ఆడెపు రాఘవులు దిగోజు లతా వెంకటాచారి పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీడీపీవో అస్ర అంజు కోరారు.నివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోషకాహారం,ప్రీ స్కూల్ కిట్ల ప్రదర్శన ఏర్పాటు చేసి,సర్పంచ్‌లు, మండల అధికారులకు పోషణ్ మాసం ప్రాముఖ్యతను ఆమె వివరించారు.

## సర్పంచ్‌ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డికి సన్మానం

**ప్రజాపక్షం/డిండి;** పంచాయతీ రాజ్ ఛాంబర్ నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇటీవల నియమితులైన శాంతిగూడెం సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డిని శనివారం డిండి మండల సర్పంచ్‌లు, మండల పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, బిఆర్ఎస్, బిజెపి పార్టీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి దివిస్ సహకారం అభినందనీయం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** విద్యాభివృద్ధికి దివిస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని కౌన్సిలర్ బద్రీ గాలయ్య,ధర్మాజీగూడెం గ్రామ సర్పంచ్ జె.నర్సింహ్మా అన్నారు.మండలంలోని ధర్మాజీగూడెం,మునిసిపల్ పరిధిలో లక్కారం గ్రామంలోని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. అధేవిధంగా రూ.98,726 విలువైన నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు పక్కిరు శ్రీనివాస్‌రెడ్డి, శారద,వెంకటమ్మ,పాఠశాల చైర్మన్ కలమ్మ,ప్రధానోపాధ్యాయులు జి.సునిత,ఎ.చిలుకమ్మ పాల్గొన్నారు.






## ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/రామన్నపేట** : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ కంట్రోల్ యూనిట్ యాదాద్రి భువనగిరి సహకారంతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ మరియు ఎస్.టి.ఐ సమాచార ప్రచార కార్యక్రమంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1 మరియు యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జె.చిన్నబాబు మరియు డాక్టర్ జి.సునీతల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రహత్ ఖానమ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాహత్ ఖానమ్ మాట్లాడుతూ యువత ఎయిడ్స్ పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో దీనిపై ఉన్న అపోహలను తొలగించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొని ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## తెలుగు సముదాయ సమావేశం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కేంద్రంలోని స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం తెలుగు సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ అధ్యక్షతన నిర్వహంచగా ముందగా వందేమాతరం గీతంలో సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జెడ్పిహెచ్ఎస్‌లో 2026 విద్యా సంబంధిత తెలుగు సముదాయ సమావేశాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని మాతృభాష అయిన తెలుగు ను విద్యార్థులకు మరింత సులభంగా, ఆసక్తికరంగా ఎలా అందించాలనేదే ఈ సముదాయ సమావేశ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. అనంతరం జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ సిఆర్‌పి లింగయ్య, రవి, వెంకన్న, నరేందర్, వెంకన్న, భారతి, జయశ్రీ, లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్‌లు



**ప్రజాపక్షం/నకిరేకల్** : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన,సరిపడా కొలతలతో కూడిన యూనిఫామ్‌లను అందించడమే ప్రధాన ధ్యేయమని హైదరాబాద్ మెప్మా ప్రధాన కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ జె.వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు.శనివారం నకిరేకల్ పురపాలక పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి,మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించినపాఠశాల యూనిఫామ్‌ల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూతనివ్వడంతో పాటు విద్యార్థులకు మేలైన సేవలందించేందుకు ప్రభుత్వం ఈ బాధ్యతలను మెప్మాకు అప్పగించిందన్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్,మెప్మా డీఎంసీ శివాజీ, మండల విద్యాధికారి మేక నాగయ్య,ఏడిఎంసీ పద్మ,సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/రామన్నపేట** : మండల కేంద్రానికి చెందిన గోర్ల నాగరాజు గ్రామపంచాయతీ కార్మికునిగా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని రామన్నపేట మాజీ ఎంపీటీసీ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సాల్వేరు అశోక్ శనివారం పరామర్శించి 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్,నాయకులు జెల్ల వెంకటేష్,బొడ్డు సురేందర్ రావు,వార్డు సభ్యులు కొమ్ము రామస్వామి,గాదె మల్లయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/మేళ్లచెరవు:** అంగన్‌వాడీలో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పోషకఆహారం లభిస్తుందని సిడిపివో సత్యనారాయణ, కిరణ్మయి లు అన్నారు. శనివారం మేళ్లచెరువు మండల కేంద్రంలోని అంగన్‌వాడీలో 9వ జాతీయ పోషణ మహోత్సవాన్ని స్థానిక సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుధాకర్‌నాయక్, సూపర్‌వైజర్ త్రివేణి, ఫరీద్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని చెర్వుఅన్నారం 1,2 అంగన్వాడీ కేందద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిలుముల సైదులు,సూపర్వైజర్ శారదా రాణి మాట్లాడుతూ చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలకు సరైన పోషకాహారం ఎంతగానో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొన్న శిరీష సురేష్,అంగన్వాడీ టీచర్లు సిహెచ్ లలిత,యన్,అరుణ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** మన అంగన్‌వాడీ మన బాధ్యత అని హుజూర్‌నగర్ సిడిపివో అడావత్ పార్వతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నట్టె రమాదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని లింగగిరి సెక్టార్ పరిధిలో రైతువేదిక నందు 9వ జాతీయ



పోషణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎవో స్వర్ణ, లింగగిరి పిహెచ్‌సి డాక్టర్ వేణుగోపాల్, పోషణ్ అభియాన్ బిసి రాజేష్, విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సోనేర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** గర్భిణీలు, బాలిం



తలు పౌష్టికాహారం తీసుకోవాలని సిడిపిఓ సుబ్బలక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 7వ వార్డు ఏరుకల బజార్ కమ్యూనిటి హాల్‌లో బొడ్రాయి బజార్ సెక్టార్ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో జాతీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈద ప్రవీణ్, కోడి శిరీష, మన్నెం అరుణ, వల్దాస్ లక్ష్మి , పోతరాజు ఇందుశ్రీ, బండారు మంగమ్మ, గండూరి రమేష్, దంతాల సాయిప్రియ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పౌష్టికాహారంతోనే గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసిడిఎస్ అనంతారం సెక్టార్ సూపర్‌వైజర్ యాక్‌పాషా బేగం అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో క్విజ్, ఆటల పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ అంగన్‌వాడీ టీచర్ మహేశ్వరి, సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు రమ, ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములు, జమున, ఆశా వర్కర్ లక్ష్మి , గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో చేనేత సహకార సంఘం 33వ వార్షిక మహాసభ సంఘం భవనంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా చేనేత సహకార సంఘం చైర్మన్ చిందం ప్రకాష్ మాట్లాడుతూ చేనేత సహకార సంఘం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహకానందించాలన్నారు. గుండాల సహకార సంఘంలో రూ. 80లక్షలతో ఆధునాతన డిజైన్ల కోసం కార్మికులకు రంగుల అద్దకం పై శిక్షణ ఇచ్చి కాలానికి అనుగుణంగా వస్త్రాలు తయారు చేయడానికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం సంఘంలో పనిచేస్తున్న బొల్లం వెంకటమ్మ, ఆంజనేయులులకు బోనస్ అందజేశారు. నూతన పాలక వర్గం సమావేశానికి హాజరై ఘనంగా సన్మానించారు. ఏడివో సచిన్, సర్పంచ్ ఐలయ్య, మోత్కూర్ చైర్మన్ రాములు, ఉప్పలయ్య, లక్ష్మి నర్సయ్య, సత్య నారాయణ, యాదగిరి, కృష్ణ, సరస్వతి, మధు, రమేష్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎస్‌పిఆర్ విద్యార్థి ఎంపిక




**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని ఎస్‌పిఆర్ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి పి.దీక్షిత్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు.ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎస్జీఎఫ్ఐ అండర్17 విభాగం హ్యాండ్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి. కన్నయ్యగౌడ్ తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి దీక్షిత్‌ను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, విజనరీ శ్రీపతి రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

# మారుతి యూత్ గణేష్ లడ్డూ రూ. 45,500కి కైవసం



**ప్రజా పక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని ఒకటో వార్డు బ్యాంక్ స్ట్రీట్‌లో మారుతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వినాయక స్వామి లడ్డూ వేలం పాటను ఎంతో కోలాహలంగా నిర్వహించారు.ఈవేలంలో పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొనగా హైదరాబాద్ కు చెందిన కందిబేడల మయూరి రవికుమార్ చౌదరి రూ.45,500తో లడ్డూను సొంతం చేసుకున్నారు.గణపతి కృపతో తమ కుటుంబానికి,వ్యాపారానికి ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం కలగాలని కోరుకుంటూ లడ్డూను దక్కించుకున్నట్లు రవికుమార్ చౌదరి తెలిపారు.

# ఖాతాదారులకు సూచనలు..

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఈనెల 28 నుంచి 30 వరకు సమ్మె కారణంగా ఖాతాదారులకు అసౌకర్యం కలగకుండా ఉండటానికి 27.09.2026 అనగా ఆదివారం పనిచేసేలా ఆర్థిక శాఖ మరియు RBI చర్యలు తీసుకుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఖాతాదారులు అందుబాటులో ఉన్న వివిధ రకాల డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అత్యవసరమైన బ్యాంకింగ్ లావాదేవీలు ఏవైనా ఉంటే ఆదివారం పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నాం. ఖాతాదారులు ముందస్తు ప్రణాళికతో తమ బ్యాంకింగ్ అవసరాలను పూర్తి చేసుకోవాలని కోరారు.

# ఐలమ్మ పోరాట పటిమ భావితరాలకు ఆదర్శం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్త చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉప్పలయ్య, వెంకన్న, సర్పంచ్‌లు ఐలయ్య, కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, దశరథ్, మంగమ్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి :** శ్రీ లక్ష్మి నరసింహస్వామి డిగ్రీ కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కనక బాలరాజు, రామకృష్ణ, ఎండి అత్తర్ ఫరీన్, లెక్చరర్లు కే.కృష్ణయ్య, సుధా, మారుతి, రవీందర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి :** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలతో అలంకరించి, ఆమెను ఉద్దేశించి పాఠకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ చల్లగురుగుల క్రిష్ణవేణి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** మండల కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్‌లో మండల వృతిదారుల సంఘం అధ్యక్షుడు కొండూరు శంకర్ అధ్యక్షతన జరిగిన వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆమనగంటి స్వామి, జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య,బొడ్డుపల్లి వెంకటేశం,పట్టణ కమిటీ అధ్యక్షుడు అక్కినపల్లి లింగయ్య, జిల్లా కమిటీ సభ్యులు పొన్న ఉప్పలయ్య,వడ్లకొండ రమేష్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి అయిలమ్మ 131వ జయంతి వేడుకలను చౌటుప్పల్ మునిసిపల్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.అయిలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేష్ గౌడ్,కమీషనర్ వెంకటేశ్వర్లు నాయక్,కౌన్సిలర్లు ఎండి.హన్నుబాయ్,దేప రమ్యరాజు,చింతల విజయలక్ష్మి సాయిలు,బత్తుల జయమ్మదాసు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ విప్లవ ధీరవనిత చాకలి ఐలమ్మ పోరాట పటిమ భావితరా



లకు ఆదర్శమని ఆమే స్ఫూర్తితో హక్కుల సాధనకోసం సంఘటితం కావాలని పోచంపల్లి రజక సంఘం పిలుపు నిచ్చారు. 131జయంతి సందర్భంగా శనివారం పోచంపల్లిలో ఆమే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీలో శనివారం చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్‌పర్సన్ మానస స్వర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ బూసిరాజుల కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగయ్య, ప్రెస్ శ్రీను,కౌన్సిలర్లు బాబురావు, నాగరాజు, విక్రమ్, రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.


**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను తిరుమలగిరి మండలంలో ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సలహాదారుడు పగడాల సైదులు యాదవ్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.



# వీరవనిత చాకలి ఐలమ్మ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** భూమికోసం,సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని నాగార్జునసాగర్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాల్లో విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ్,ఐలమ్మ ఉత్సవాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ,భవన నిర్మాణ కమిటీ సభ్యులు రాములు, చెన్నయ్య, సత్తయ్య, సునీత,జిల్లా ఎన్‌జిఓ ప్రతినిధులు మురళి,శంకర్ రెడ్డి,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి కె. నరసింహ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఆర్‌ఐ జానయ్య, ఫింగర్‌ప్రింట్స్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, వెల్ఫేర్ ఆర్‌ఎస్‌ఐ సాయిరాం పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, పేదలు, రైతుల హక్కుల కోసం భూస్వామ్య దోపిడికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కామ్రేడ్ చిట్యాల (చాకలి) ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలకు ఉద్యమిద్దామని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మబిక్షం భవన్‌లో సిపిఐ పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఐలమ్మ 131వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్షులు దంతాల రాంబాబు, గౌరవ అధ్యక్షులు చామల అశోక్ కుమార్, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడెల్లి శ్రీకాంత్, అయితగాని కామేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** చాకలి ఐలమ్మ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్ర




మంలో డిఆర్ఓ ప్రేమ్‌రాజ్, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి డా. విశాల్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ, ట్రైనీ డిప్యూటి కలెక్టర్‌లు రవితేజ, అనూష, డిఐఇఓ సులోచన రాణి, జిఎం ఇండస్ట్రీస్ భారతి, ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునుగోడు:** సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు బాతరాజు సత్తయ్య,ప్రధాన కార్యదర్శి రేవెల్లి సైదులు,రేవెల్లి అంజయ్యపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**వివక్ష,అణచివేత,దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలిచి తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టిన త్యాగజీవులు కొండా లక్ష్మణ్ బాపూజీ,చిట్యాల ఐలమ్మ అని ఎంజీయూ రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి కొనియాడారు.శనివారం చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి,ప్రిన్సిపాల్ శ్రీదేవి,అరుణప్రియ,రమణారెడ్డి, జక్కా సురేష్ రెడ్డి,షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ :**భూమి కోసం,భుక్తి కోసం దొరల పాలనను ధిక్కరించి వెట్టిచాకిరి,భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు,మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య అన్నారు.మండల కేంద్రంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.అనంతరం ఐలమ్మ విగ్రహానికి స్థానిక ఎస్‌ఐ రాంబాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్,మాజీ జెడ్‌పిటీసీ మేతరి యాదయ్య ఘనంగా నివాళులర్పించారు.

**ప్రజాపక్షం/నాంపల్లి :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఆర్‌ఐలు, జీపీఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని వీరనారి ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ ఆదర్శాలను పుణికిపుచ్చుకుని



బీసీలంతా ఐక్యమై బహుజన రాజ్యాధికార స్థాపన దిశగా ముందుకు సాగాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్, శివరామకృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం, సేవలు చిరస్మరణీయమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం ధీర మహిళ చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని మిర్యాలగూడ పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ బాధ్యులతో కలిసి మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జావిద్, ఎండి హామీదుద్దీన్ మోయిజ్, జిల్లా కాంగ్రెస్ ప్రతినిధి నూకల వేణుగోపాల్‌రెడ్డి, వన్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడిరెక్క ఇంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలోగల బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ ఆర్డీవో ఎస్.రమణారెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు.

**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్‌దయాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అశోక్, కిరణ్‌కుమార్,





టిఏ రాంబాబు, రమేష్, గుండు విజయలక్ష్మి, అనంతు విజయలక్ష్మి, దాసరి ఉమా పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేగటి రవి గౌడ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ వీరబోయిన గంగరాజు యాదవ్ పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/బొమ్మలరామారం :**మండలం మర్యాల గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగీ గణేష్, ఉపసర్పంచ్ ఈదులకంటి శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి రాక్యల శ్రీశైలం, సిపిఐ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేష్, వార్డు సభ్యులు ఈదులకంటి సురేందర్ రెడ్డి, నాగిరెడ్డి స్వప్న కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఫోరం మండల అధ్యక్షుడు, యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మల్ల వెంకటేశం గౌడ్, సీనియర్ పాత్రికేయుడు రెబ్బ కుమారస్వామి పాల్గొన్నారు.

## కొత్త కోటేశ్వర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామంలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్ మాస్టర్ కొత్త కోటేశ్వర్‌కు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కొమ్మాయిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ తిరుపాల ఐలయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

